


# ట్రైనింగ్

ద్రోణంరాజు

జోరున వర్షం కురుస్తోంది.

'ఏమిటబ్బా ఈ వర్షం! ఇలా కురుస్తోందేమి టివాళ హఠాత్తుగా!'

ఆఫీసుకు బయులుదేరబోతూ అనుకున్నాడు శివకుమార్.

కాస్సేపు వరండాలో పచార్లు చేశాడు అటూ ఇటూ. ఒక పట్టాన తగ్గేట్టు లేదు. ఆఫీసుకు టైమవుతోంది. వాకిట్లోకొచ్చి నిలబడ్డాడు. అరఫర్లాంగు దూరంలో బస్సుస్టాపింగు దగ్గర జనం నిలబడ్డారు తడుస్తూ.

బస్సు అక్కడ ఆగుతుందన్న నమ్మకం పెద్దగ లేదు శివకుమార్‌కి.

ఇటువైపు చూశాడు. దూరం నుంచి టాక్సీ వస్తోంది ఖాళీగా.

'ఏయ్ టాక్సీ' చెయ్యూపాడు.

ఆదే సమయానికి ఇరవై ఏళ్ళ అమ్మాయి ఆ జనం మధ్యనుంచి తప్పించుకుని టాక్సీవైపు పరుగెత్తుకొచ్చింది ఆశగా. వాడు శివకుమార్ దగ్గర ఆపబోయి, ఆ అమ్మాయిని చూసి చటుక్కున ఇంకాస్త ముందుకు పోనిచ్చి ఆపాడు.

'వెధవ! ఎలాగయినా ఆడవాళ్ల మీదుండే గౌరవం మగవాళ్లమీద వుండదు. చెయ్యెత్తి పిలిచింది నేను. ఎక్కింది ఆ అమ్మాయి!' గొణుక్కున్నాడు.

టాక్సీ బుర్రుమంటూ సాగిపోయింది.

శివకుమార్ సైకిల్‌రిక్షా ఎక్కి వెళ్ళాడు. ఆఫీసులో అడుగుపెట్టాడు.

నమ్మలేకపోయాడు. అంతా విచిత్రంగా కన్పించారు. ఎప్పుడూలేని కళాకాంతులు అందరి మొహాలలోను కన్పించాయి. అందరూ చిరునవ్వులతో ఆహ్వానించారు.

నాలుగురోజులనుంచీ సరిగా గెడ్డం చేసుకోని ఆనందరావు గెడ్డం అనేది అద్దంలా [illegible]. చక్కగా నూనె రాసుకు తలదువ్వుకుని వున్నాడు.

నెలనెలా సెలూన్‌వాడి మొహాన అర్ధరూపాయి తగలెయ్యటమెందుకని, మూడునెలల కొకసారి చెట్టుక్రింద మంగలిని పిలిపించుకుని అరగా లతో పనిముగించుకుని, ఎగుడుదిగుడుల క్రాఫుతో తలేసుకుని ఆఫీసుకొచ్చే భుజంగరావు అవాళ చాలా షోకుగా, పళ్ళుపళ్ళుగా, సన్నన్నగా, సెలూన్‌లో క్రాపు చేయించుకుని వున్నాడు.

నాకలాడి మొహాన బోలెడు డబ్బు పోరెయ్యడ [illegible] ఇంట్లోనే ఉతికించుకుని, ఆబట్టలే రోజూ వేసుకుని వచ్చే చలపతిరావు మల్లెపువ్వు లాంటి ఇస్త్రీ బట్టలు వేసుకుని వచ్చాడు.

పట్టుచేతుల చొక్కా, పంచె, ధరించి వచ్చే నాగభూషణం స్లాక్‌షర్టు, ప్యాంటు వేసుకు వచ్చాడు.

అందరిలోనూ కానవచ్చే విశేషం ఒక్కటి కనిపించింది.

అంతా చక్కగా గెడ్డం చేసుకుని వున్నారు. హాలంతా సెంటు, హేరాయిల్, స్నో, పౌడరు వాసనలు కొడుతున్నాయి.

“ఇంపుకా వర్షం కురిసిందివాళ!” అడిగాడు ఆఫీసుబాయ్ బాలయ్యని.

“అది కాదు సార్ .... ” నవ్వాడు వాడు.

“మరెందుకురా?” అర్థంకాక అడిగాడు కుమార్.

“మీకు తెలియదా? ... ”

“ఊహూ .... ” తలూపాడు.

“మనాఫీసు .... ఆఫీస్లో .... ” వాడికి నవ్వాగటం లేదు.

“సరిగ్గా చెప్పి ఏడవరా” విసుగ్గా అన్నాడు కుమార్.

“ఒక అమ్మాయి వచ్చింది సార్”

“ఎప్పుడూ? ”

“ఇవ్వాళ”

“ఓహో! అలాగా! ఎందుకు?”

“ఎందుకేంటిసార్? ఉద్యోగం”

“నాకు తెలియదే! ఏ డిపార్టుమెంటు?”

“[illegible] .... వరండాలో గది సార్” [illegible] చూపించాడు. ఆ గది ఈహాలుకు సరిగా ఎదురుగా వుంది.

“అదన్నమాట అసలు విషయం!”

“కాదు సార్! మీరు ఐదురోజులు లీవ్‌లో పోయారు. అందుకని మీకొక్కరికే తెలియ లేదు. అందరికీ తెలుసు”

గాజుగ్లాసులు చప్పుడు చేసుకుంటూ వెళ్లాడు వాడు [illegible].

# లవ్

కృష్ణమోహన్



వాతావరణం మార్పుకు గల కారణాన్ని ఇలా వూహించుకున్నాడు శివకుమార్.

'ఆ అమ్మాయి ఇవాళ ఉద్యోగంలో చేరుతుందని అంతా గ్రహించి శుభ్రంగా వచ్చారు. అలా శుభ్రంగా వస్తున్నారని కాస్తంత ముందు తెలిసింది గాబట్టే వర్షం జోరున కురిసింది.

ఒక్కసారి అందరి మొహాలు పరీక్షగా చూశాడు.

ఒక్కడూ తనవైపు చూడటం లేదు.

తప్పేగొయ్యా!

అందరికళ్ళూ ఆవరండాలో అమ్మాయి వైపే వున్నాయి.

'పిల్లరోగం తగలెయ్య! పెళ్ళిళ్ళయి, బిడ్డల తల్లిదండ్రులైనా కూడా ఇదేం జబ్బు!' నవ్వుకున్నాడు.

తనఫైలు విప్పాడు.

అరగంట గడిచింది. గుమ్మంలో గాజుల గలగల వినిపించింది.

అందరూ తలలెత్తారు. శివకుమార్‌మాత్రం ఎత్తలేదు. తనపని తాను చేసుకుంటున్నాడు.

ఆఅమ్మాయి సరాసరి జనరల్ మేనేజరుగదిలో కెళ్ళింది.

అందరికళ్ళు ఆ తలుపు వైపే వున్నాయి. అందరూ చెవులు రిక్కించి వింటున్నారు. అయినా సరిగా వినపడటంలేదు.

లోపలి బెల్ మ్రోగిన చప్పుడయింది. బాలయ్య పరుగెత్తాడు. చీటీపట్టుకొచ్చి శివకుమార్ టేబుల్ దగ్గిర నుంచున్నాడు.

"ఏమిట్రా?" చీటీ మడత విప్పి చదివాడు. లేచాడు.

"హలోయ్ కుమార్" కుర్చీ చూపించాడు.

ఆ అమ్మాయివైపు చూడక తప్పలేదు.

తెల్లబోయాడు.

ఆ అమ్మాయీ అలాగే కన్పించింది.

ఇంతకూ ఆ అందాలరాశి ఎవరోకాదు!

తను కష్టపడి సంపాదించుకొన్న టాక్సీని ఇచ్చే ఎగరగొట్టేసుకు పోయిన తెలివిగల అబల!

పరిచయం చేశాడు మేనేజరు.

"చూడు మిస్టర్ కుమార్! ఈ అమ్మాయి రిసెప్షనిస్ట్—కం—కరస్పాండెంట్. ఉత్తరాలు అవీ వ్రాస్తుంది. వచ్చినవి పార్టుచేసి పంపిస్తుంది. కాస్త శ్రమఅనుకోక రోజూ సాయంత్రం ఒకగంట సేపు ఆపనంతా ఎలా చెయ్యాలో ఏవి ఎవరికి పంపాలో నేర్పాలి" మేనేజరు అడిగాడు.

"నేను చిన్నవాణ్ణి. క్షమించండి. ఇంకా బాగా అనుభవం వున్న పెద్దవారితో చెప్పండి".

వినయంగా అన్నాడు. మేనేజరు చిన్నబుచ్చుకున్నాడు.

నేను ఏడుగంటలదాకా ఆఫీసులోనే వుంటున్నాగా. కాస్త మీరు ఐదునుంచి ఆరుదాకా పాఠం చెప్పేస్తేచాలు" మళ్ళీ అడిగాడు బ్రతిమాలుతున్నట్లుగా.

"సారీ..... మరోలా అనుకోకండి. మీకు తెలియున్నదే వుంది. రోజూ సాయంత్రం నేను టెన్నిస్ ఆడుకుంటాను. అది అంటే నాకు ప్రాణం. అందుకని......." నసిగాడు శివకుమార్.

మేనేజరుకు కాస్త చిరాకు కలిగింది. అయినా ఏం చెయ్యలేడు.

శివకుమార్ అనేకసార్లు యజమాని కొడుకుతో కూడా టెన్నిస్ ఆడుతాడు. అతనంటే ఆ జూనియర్ "బాస్"కి చాలా ఇష్టం కూడాను. అందుకని ఇహ మారు మాట్లాడలేక పోయాడు.

"సర్లే...... ఏదో మా అవస్థ మేం పడతాం".

మేనేజరు నిరాశతో అన్నాడు ఆ అమ్మాయికి కూడా ఉత్సాహం తగ్గిపోయినట్లయింది.

బెల్ మ్రోగింది.

బాలయ్య వచ్చాడు. చీటి వెళ్ళింది యింకొకరికి.

• • •

ఆఫీసులో అంతా ఒకటే గుసగుసలు.

"మన రాంబాబు చాల అదృష్టవంతుడు. ఇరవయ్యేళ్ల అందాల రాణికి రోజూ పాఠాలు చెప్తాడు దగ్గరకూచోపెట్టుకుని. మనల్నెవర్నీ పిలవనే లేదు. ఆ మేనేజరుగాడు. వెధవ...... వెధవన్నర వెధవ!"

ఆనందరావు అన్నాడు కాఫీ చప్పరిస్తూ.

"ఏడ్చాడు! అది వాడి మొహం చూస్తుందా ఏం?"

ఇడ్లీ విరుస్తూ అన్నాడు భుజంగరావు.

తన అంద చందాలు ఒకసారి ఎదురుగా అద్దములో చూసుకుని మురిసిపోయాడు. లోతుకు పోయిన కళ్ళు, పీక్కుపోయిన దవడలతో మెరిసిపోతున్న భుజంగరావుకి ముగ్గురు పిల్లలు.

ఆనందరావుకి నాలుగున్నర!

"అయితే ఎవరి మొహం చూస్తుందంటావ్?" చలపతి మహా ఆదుర్దాగా ప్రశ్నించాడు.

"నీకెందుకురా? ఇద్దరు పిల్లలు, మళ్ళీ రేపో మాపో కనేరోజులు మీ ఆవిడకు".నాథూరాం సీరియస్‌గా అన్నాడు.

"జాన్లే! నీకే కావాలి. పెళ్ళికాని కుర్రవెధవ్వి. నీకే చాన్సులున్నాయి.

ఇంచుమించు ఏడుపుమొహం పెట్టి అన్నాడు గోవిందరావు.

"ఓరి మీ ఇళ్ళు బంగారంగానూ ఎప్పుడూ ఆ అమ్మాయి సంగతేనా? అసలు మీరు తిండి తిప్పలు తింటున్నారా? సరిగా నిద్రపోతున్నారా? నాకనుమానంగానే వుంది" శివకుమార్ కుర్చీ లాక్కుని కూర్చుంటూ అన్నాడు.

"నీకు పెళ్ళయింది గాబట్టి సరిపోయిందిరా లేకపోతే వచ్చిన మర్నాడే నీ మెళ్ళో పూలదండ వేసుండును.వస్తాదువి, కుర్రవాడివి,అందగాడివి" చలపతి తన మనసులోని మాట చెప్పేశాడు.

శివకుమార్ లోలోపల నవ్వుకున్నాడు.

"అందుకే నేను ఆఅమ్మాయివంక చూడను. తెలిసిందా? మీకూ నాకూ గల భేదం ఏమిటో?"

ఫ్రూట్‌సాలెడ్ కలిపాడు చెమిచాతో.

"రాంబాబుగారూ రోజుకో డ్రెస్ వేస్తున్నాడు చూశావా?" దూరంగా ఎక్కడో కూర్చుని కాఫీత్రాగి క్యాషియర్ బల్ల దగ్గరకు బిల్లు ఇచ్చేందుకు లేచివెడుతున్న రాంబాబును చూసి అన్నాడు భుజంగం.

"జీతం డబ్బులు ఇందుకోసం తగ లేస్తున్నట్టున్నాడు! వాడి పెళ్ళాం గోల! అయినా నాకు తెలియకడుగుతాను. కాలేజీలో మహామహా సోకురాయుళ్ళని చూసిన పిల్ల, మన గాడి బుష్‌షర్టులు, భుజంగంగాడి సెంటు, ఆనందరావుగాడి హెయిరాయిలు, చూసి ప్రేమిస్తుందట్రా! పిచ్చివాళ్ళు గాకపోతే!" నవ్వాడు నాగభూషణం.

• • •

ఆఫీసులో అంతా మాట్లాడుతూనే వున్నారు, రేఖతో ఎప్పుడో అప్పుడు ఏదో ఒక నెపంమీద.

కాని శివకుమార్‌మాత్రం మాట్లాడ్డం లేదు.

అదే ఆశ్చర్యంగా తోచింది రేఖకి. మూడు నెలలు దాటినా ఒక్కసారీ మాట్లాడలేదు. తనగదిలోకి రాలేదు. వరండాలో తిరుగుతున్నప్పుడు గాని ఒకరికొకరు ఎదురు బొదురుగ వస్తున్నప్పుడుగాని పలకరించనేలేదు శివకుమార్.

"పెళ్ళయిందిట మీ అన్నయ్య లెక్చరర్‌గా వుండేప్పుడు ఇంటర్ చదివేవాట్ట. ఇక్కడ ఉద్యోగంలో చేరగానే కనుపించాడొచ్చి. చాలా మంచి వాడనీ, అల్లరి చిల్లరి రకం కాదనీ చెప్పారు మీ అన్నయ్య"

వాసంతి అతన్ని గురించి తనకి తెలిసింది చెప్పింది.

"అయినా ఆఫీసులో అందరికళ్ళూ నావైపే వుంటాయి! వాళ్ళందరికీ అందమైనభార్యల్లేరూ? పిచ్చివాళ్ళలేరూ? ఇతనొక్కడే ఎత్తిత్తాడు? యిబ్బో! ఇలాంటివాళ్ళని చూడా చూశా. నీకు తెలియదాదీనా! ఇదొకరకం సైకాలజీ! బెట్టుగా వుంటే ఆడదిలొంగివస్తుందనిదైర్యం చేస్తుందని వాళ్ళభిప్రాయం, కాఫీ కలుపుతూ అన్నది రేఖ.

"అయినా పెళ్ళయిన వాళ్ళ జోలి నీకెందుకే! పాపం ఆ నాగభూషణం అనేకుర్రాడు తెగతిరుగుతున్నాడు మా ఇంటి చుట్టూ. నువ్వుపిలుస్తావేమోనని కాస్త దయతలచరాదా"? వాసంతి నవ్వుతూ అన్నది.

"అయినా ఇతగాడికెందుకు, నిగ్రహం ఏ పాటిదో కాస్త చూడాలి".

"ఎందుకే వన్నెక? ఇలా నాస్తుం! ఏదన్నా చిన్నప్పుడే పడితే మళ్ళీ దిద్దుకోలేవు. నిన్నిప్పుడికి మీనాన్న, అమ్మ ఉద్యోగానికి పంపించినారంటే, గొప్పతనమది. తరువాత పాపిష్టాడా వాలో వస్తుంది. అతనింటికి తరుము వెళ్లేవ్! ఆవిడే వస్తా అనుకుంటుందేమో!" హెచ్చరించింది.

"ఫరవాలేదు లేవే! నేనేమంత పిచ్చిదాన్ని గాను కాలు జారడానికి"". లేచింది నవ్వుతూ.

• • •

ఒకరోజు శివకుమార్ టెన్నిస్‌మాచ్‌నుంచి తిరిగొస్తున్నాడు. అతన్ని దూరంనుంచి చూసిన రేఖ చటుక్కున పేవ్‌మెంట్ ప్రక్కన చెట్టు దగ్గిర ఆగింది.

"గుడ్ ఈవినింగ్"

ఆగిపోయి, మొహం ఇటు తిప్పాడు. ఓ 'మీరా!' విష్ చేశాడు.

"ఎక్కడ మీ ఇల్లు?" ప్రశ్నించింది చిరునవ్వుతో.

"ఇంకా అరమైలు"

"ఫామిలీతోనే వుంటున్నారా?"

"ఆఁ అవునండి".

"మరి మీవాళ్ళని ఒక్కసారి పరిచయం చెయ్యలేదే! ఆవిడ గ్రాడ్యుయేట్ అని విన్నాను."

"ఆఁ ... ఏదో! బి. ఏ. ప్యాసైంది" ముక్తసరిగ్గా అన్నాడు. ఇక వెళ్ళాలని చూశాడు. అది కనిపెట్టింది రేఖ.

"నేనూ బహుశా మీ యింటిదాకా నడవాలేమో....." ఏమంటాడోనని అన్నది.

"ఎందుకు? బస్సుందిగా"

"ఇక్కడ ఆగేట్టు లేదు. అక్కడయితే చాలా మంది దిగచ్చు."

"ఓహో! అలా అయితే మంచిదే. వెళ్ళండి పాపం మీ కవతల ప్రొద్దు బోతుందేమో" అంటూ ఎదురుగ్గా వున్న సందులోకి నడిచాడు. నిజానికి అది అతని దారికాదు. కనీసం గుడ్‌నైట్ అని అనికూడా అనలేదు వెళ్లేముందు.

రేఖ అన్నా వినిపించుకున్నట్లు లేదు.

మండింది రేఖకి.

"పెళ్ళయిన వాళ్ళకి దురద మరీ ఎక్కువంటారు. అది ఆఫీసులో అందరి విషయంలోనూ నిజమైంది. కాని ఇతన్లో ఆలక్షణాలు ఏకోశానా లేవే!" ఆరాత్రి జానకిదగ్గర అన్నది." తిక్క కుదిరిందా?" పగలబడి నవ్వింది జానకి.

• • •

మెలవరోజు ఏమీ తోచక రేడియో త్రిప్పుతున్నాడు శివకుమార్. వాకిట్లో కారాగిన ధ్వని వినిపించింది. అటు చూశాడు కిటికీగుండా.

అప్సరసను మించిన కాంతులు చిమ్ముతూ వచ్చింది రేఖ.

"మీరు పిలవక పోయినా వచ్చాను మీ ఇంటికి."

"ఓ....దానికేం! రండి సోఫా చూపించాడు.

కూర్చుంది. ఫ్యాన్ వేశాడు. రివ్వుమని వీచే గాలికి, రేఖ పమిట తొలిగింది.

ఎత్తయిన, బిగువయిన, సుందరమైన తన వక్షస్థలం వైపు వెర్రిగా చూస్తాడనుకుంది రేఖ. కాని అదికేవలం తన పొరబాటు అభిప్రాయమేనని మరుక్షణమే గుర్తించింది.

అతనుకళ్ళు కూడా ఇటు త్రిప్పలేదు సరిగదా పేపరు తిరగేశాడు.

"ఏదో పనిమీద వచ్చినట్టున్నారు!'

వినయం పుట్టిపడింది ఆమాటలో.

"ఏమీలేదు. ఎల్లుండి మా అన్నయ్య గృహప్రవేశం అవుతున్నాడు. అందరికీఇచ్చానుకార్డు. మీ ప్రెండ్రోజుల్నుంచి రావటం లేదాఫీసుకి. అందుకని ఇంటికొచ్చాను" శుభలేఖ ముందు పెట్టింది.

చదువుకొన్నాడు.

"చాలా సంతోషం. తప్పకుండా వస్తా"

అంతకంటే ఎక్కువ మాట్లాడ దలచలేదని ఆతని ధోరణి చెపుతోంది.

"అక్కగారేరీ? మీపాప యెక్కడ?" ఇంకా సేపు కూర్చోవాలని ఎత్తు వేసింది.

"వూరికెళ్ళింది."

"అరె! కాఫీ దొరుకుతుందనుకున్నానే!"

"దానికేం? క్షణంలో పట్టుకొస్తా! మీరు కూచోండి"

లేచి వెళ్ళాడు. కాని కూర్చోబుద్ధి కాలేదు రేఖకి.

'మీరెందుకు చెయ్యి కాల్చుకోవటం?" ఆడదాన్ని నేనున్నాగా!" వెనకాలే వచ్చినుంచున్న రేఖను చూసి తెల్లబోయాడు.

"ఎంతమాట! మీరు అతిథులు! మీకెందుకు శ్రమ"?

వెళ్ళి కూర్చోమన్నట్టుగా సౌంజ్ఞ చేశాడు. వ్లగ్గు గుచ్చాడు. హీటర్ వెలిగింది. కాని రేఖ కదల్లేదు.

"వంటకూడా మీరేనల్లే వుందే చేసుకోవటం?' గిన్నెలు, వాటి వాలకం చూసి అడిగింది.

"ఆఁ' ముక్తసరిగా వుంటున్నాయి జవాబులు.

చిరాకేసింది రేఖకి.

'ఇంతకూ ఏ అన్నయ్య? ఎలా అన్నయ్య? ఏం చేస్తున్నాడు? మీ అసలు వూరు ఏదీ?'ఇత్యాది ప్రశ్నలు కురిపించే తనతో కాస్సేపు కాలక్షేపం చేస్తాడనుకొంది. కాని అవేవీలేవు సరిగదా, అసలు అడిగిందానికే జవాబులు క్లుప్తంగా వుంటున్నాయి.

"అయితే అక్కగారొచ్చేదాకా మీరొక్కరే నన్నమాట" తలుపు కానుకుని నుంచుని చేతులు పైకెత్తి తలుపును పట్టుకుని అటు ఇటూ మెల్లగా తలుపుతోపాటే పయ్యారంగా వూగుతూ అన్నది.

"అన్నమాటేగా"

పాలు వెచ్చబెట్టుతూ అన్నాడు.

రేఖ ఎంతో ప్రయత్నిస్తోంది అతన్ని మాంచి రసచర్చలోకి దింపాలని. కాని ఫలించటం లేదు.

"తీసుకోండి" కప్పు అందిస్తూ అన్నాడు.

"అద్భుతం. మీ కాఫీయే ఇంత బాగుంటే వంటింకెంత రుచిగా వుండాలి !" నవ్వింది, తమాషాగా కళ్లు త్రిప్పుతూ.

అతను చాలా సన్నగా నవ్వీ నవ్వనట్టుగా నవ్వి వూరుకున్నాడు.

"తప్పకుండా వస్తారుగా గృహప్రవేశానికి?" మళ్లీ ప్రారంభించింది సంభాషణ.

"అలాగే!" కాఫీనోట్లోకి పిల్చుతూ అన్నాడు.

"మాఅన్నయ్యలెండి! చక్కని బంగళా కట్టాడు మానాన్న, వాళ్లనాన్న అన్నదమ్ములబిడ్డలు. నాకీ వూళ్లో వుద్యోగం చూసిపెట్టి పిలిపించిందికూడా ఆతనే."

తలవూపటం తప్పితే మాటా పలుకూ లేదు ఆతను. భలే కోపం వచ్చింది రేఖకి.

కాఫీలు పూర్తయ్యాయి.

వెళ్ళి ఇద్దరూ చెరో సోఫాలో ఎదురుబొదురుగా కూర్చున్నారు.

ఆతను రేడియోస్విచ్ ఆన్‌చేశాడు. హైదరాబాదు పెట్టబోయాడు.

"ఎబ్బె! ఆ హిందూస్తానీ క్లాసికల్‌మహా చిరాకు నాకు. ఫిలింరికార్డ్సు పెట్టండి" అంటూ లేచి బ్యాండు మార్చేనాబ్ త్రిప్పబోయింది. ఆతనూ అదే సమయానికి త్రిప్పబోయాడు. ఆమె ఉద్దేశ పూర్వకంగా తన జడ అతని కళ్ళ మీదుగా, చెంపల మీదుగా, జారేట్టు గిరుక్కున మెడ వంచింది ప్రక్కకి ఏమీ ఎరుగనట్టు. అనుకోకుండా ఆమె చెయ్యి అతని చెయ్యిమీదపడింది ఆ నాబ్ త్రిప్పబోయే సమయానికి.


అతను చటుక్కున వెనక్కి లాగేసుకున్నాడు తన చెయ్యి 'సారీ' అంటూ. రేఖ ప్రయత్నం వృథా అయింది.

అతను తన జడలోని గులాబీలు, చామంతుల పరిమళాలకు మత్తెక్కి ఆవేశంతో తనను వళ్లోకి లాగేసుకుంటాడని, అప్పుడు ఫెడీలుమని లెంప వాయిద్దామని ఉబలాటపడింది. బుద్ధి లేదూ! "రంభలాంటి భార్యవుండి, పిల్లాడి తండ్రివై, ఏం తెగులు?" అని ఛడామడా పెట్టేద్దామనుకుంది.

కాని పాపం అవేవీ సాగలేదు.

రేఖకు లోలోపల మండిపోతోంది.

అయినా నిస్సహాయురాలు. వచ్చిన దారినే వెళ్ళింది.


సినిమానటులు

మీరు సినీకారులుగాచేరి, నెలకు మంచివరుమానం పొందవలెనన్నచో నేడే మాకు వ్రాయండి. ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషు లేక హిందీలో వ్రాయవలెను.

**BOMBAY FILM SERVICE**
**(W.A.P.) Phagwara (N.R.)**

గృహప్రవేశం వైభవంగా జరుగుతోంది. ఇల్లంతా కళకళలాడుతోంది. చుట్టాలు అసంఖ్యాకంగా వచ్చారు. "ఏమే జానకీ? మన శివకుమార్ ఈ'వూళ్లోనేవున్నాట్ట! పిలిచిరాలేదూ? రేఖ తండ్రి గోపాలరావుగారు చుట్టముట్టిస్తూ అన్నాడు.

"ఏ శివకుమారూ? మీ ఆఫీసులో ఆయనా ఏమిటీ?" జానకి తాంబూలాల పళ్లెం టేబుల్ మీదపెట్టి రేఖ వైపు చూస్తూ అడిగింది.

"ఏమిటి! శివకుమారా? మనకేం చుట్టం? ఆశ్చర్యంగా అడిగింది. పువ్వులుమాలగా గుచ్చుతూ

"అయ్యో! మనక్కావల్సినవాడేనే! ఏడేనిమిదేండ్ల క్రితం తల్లిపోయింది. అప్పుడే కాస్త పొలం, ఇల్లు అమ్ముకొని సొంతవూరు వదిలేసి చదువుకెళ్లిపోయాడు. తోబుట్టువు లెవ్వరూ లేరు. ఆ అమ్మిన డబ్బుతోనే బి. కాం. ప్యాసై, టైపు షార్టు హ్యాండ్ కూడా నేర్చుకుని ఏవేవో ఉద్యోగాలు చేశాట్ట. పూనాలో, జెంషడ్‌పూర్‌లో! చివరికి ఈ హైదరాబాదు వచ్చి ఏడాదినుంచి ఇక్కడ వుద్యోగం చేస్తున్నాడు"

గోపాలంగారు శివకుమార్‌గారి చరిత్రంతా చెప్పారు.

"అయితే ఆయనే అయివుండాలి. నల్లా... పొడుగ్గా వుంటాడు. క్రాఫింగు పైకి దువ్వుతాడు." రేఖ వర్ణించింది.

"ఆఁ వాడే.....రెణ్ణాళ్ళ క్రితం కనపడ్డాన్లే ఒంటరిగా! ఎవరో పత్తిడి చేసి తీసుకొచ్చారు, పిల్లనిచ్చుకోవాలని"

"పిల్లా! పిల్లేమిటి?" తెల్లబోయింది జానకి.

అంతకన్నాతెల్లబోయింది రేఖ.

"ఔనమ్మా! వాడికింకా పెళ్ళి కాలేదు"

"ఏమిటీ! విచిత్రంగా వుందే! అయిందని ఆఫీసులో అంతా అనుకొంటుంటేనూ!

పైగా వాళ్లతో కూడా అన్నాడు తనభార్య బి.ఏ. ప్యాసైయిందని. ఇంట్లో ఉయ్యాలకూడా కనిపించింది.!" రేఖ అమాయకంగా అన్నది.

"అరినీవచ్చి అబద్ధాలు! వాడెప్పుడూ అంతే! అందర్నీ ఆటలు పట్టిస్తాడు. వాడికి పెళ్లైక్కడుంది! నన్ను పిలవకుండా ఎలా చేసుకుంటాడె!

ధీమా ఉట్టిపడింది ఆమాటల్లో.

"నిజం నాన్నా! ఇంట్లో వంట సామాన్లు గూడా వున్నాయి."

"వాడెప్పుడూ సొంతంగానే వంట చేసుకు తింటాడు. హోటల్‌చాయలకి పోడు."

"అయితే టోపీ వేశాడన్నమాట" జానకి నవ్వింది.

"వెళ్ళి పిలిచిరండి! నేవచ్చాననిచెప్పండి. పరుగెత్తుకొస్తాడు. పైగా ఈ వూళ్లో మనక్కాస్త చుట్టం అని చెప్పుకోదగ్గవాడు వాడొక్కడే.' సిగ్గుపడ్డాడు.

"అయితే అడ్వాటే మీ రేఖదే మావయ్యా" నవ్వుతూ చూసింది రేఖవైపు.

ఏబ్బె! నాకాదు. పిడే అన్నట్టు తలూపిందిరేఖ.

గోపాలంగారు ఒకసారి నవ్వుతూ చూశాడు కూతురు వైపు.

రేఖకి సిగ్గు ముంచుకొచ్చింది. ఇద్దరూ వెళ్ళక తప్పలేదు.

వరండాలో పచార్లు చేస్తున్నాడు శివకుమార్.

కార్లోంచి జానకి, రేఖ దిగారు.

సరాసరి వరండా ఎక్కారు.

ఖంగారు పడ్డాడు శివకుమార్. అనుకోనిరాక! అందులో ఇద్దరు!

"రండి....రం...డి....' తడబడిందిమాట.

ఇద్దరూ లోపలికెళ్ళారు. సోఫాలో కూర్చున్నారు.

"మీ ఆవిడ....ఎక్కడండీ?' జానకి అడిగింది.

ఎవరో అమాంతంగా పీకట్టుకున్నట్టునిపించింది శివకుమార్‌కి.

"మ్యాటినీ.......కి......వె.....ళ్ళింది"

"ఓహో! ఇవ్వాళ మీవాళ్ళకోసం ప్రత్యేకంగా ఒంటిగంటకే ఎవరేస్తున్నారండీ మ్యాటినీ?"

శివకుమార్ నోటంట మాట లేదు.

"మీ ఆవిడ ఫొటో అయినా చూపించండి ఒకసారి........" పకపక నవ్వింది జానకి.

"ఉయ్యాల్లో బొమ్మనిపడుకోబెట్టి వూపుతూ వుంటారా?" జానకి విరగబడి నవ్వింది. జాలేసింది రేఖకి. శివకుమార్ అవస్థ చూసేసరికి.

మీరు ఎంత మందికైనా టోకరా వెయ్యవచ్చు! కాని వరసకి మీకూ, నాకూ కూడా మావయ్య అయిన బట్టతల గోపాలం గారికి మాత్రం టోకరా వేయ్యలేరుగదూ?.....మీకు పెళ్ళయిందా?ఎప్పుడంటే? పిల్లాడెఆదెప్పుడూ?

వేళాకోళం అంతులేకుండా సాగిపోతోంది. జానకి రేఖా పగలబడి నవ్వడం మొదలెట్టారు.

శివకుమార్‌కు ఇంచుమించు ప్రాణంపోతున్నట్లయింది. తలతిరిగిపోతోంది. బాధగా, తల పట్టుకున్నాడు తోచక.

"ప్లీజ్..... క్షమించండి. కొన్ని కారణాలవల్ల అలా చెప్పాల్సొచ్చింది. అందరికీ...మీరె ళ్ళండి. మా మామయ్యతో చెప్పండి నే సాయంత్రంవస్తానని...మీరు మా చుట్టాలని తెలియదు. తెలిస్తే అలా అబద్ధాలాడ్తానా?" దీనంగా అన్నాడు.

"మీరు అబద్ధాలాడటంలో ఘనులని మా గోపాలం మామయ్య చెప్పాడు. కనుకమిమ్మల్ని వెంట తీసుకెళ్లాల్సిందే" జానకి గట్టిగా అన్నది.

"వూరుకో అన్నట్టు సౌంజ్ఞచేసింది రేఖ.

"అయితే నువ్వేతెచ్చుకో మీకొలీగుని...నేపోతా చకచక వెళ్ళిపోయింది. జానకి.

ఐయిదు నిమిషాలు గడిచాయి వంచినతలఎత్తలేదు శివకుమార్.

"మొన్న నా ప్రవర్తనకి చాలా సిగ్గుపడుతున్నా క్షమించండి" అతని మొహంలోకి చూసింది.

"మీతో అబద్ధాలాడినందుకు క్షమించాలి. మీ ప్రవర్తనలో ఏం లోపం ఉందని?" అమాయకంగా అడిగాడు

అబ్బా! నాటకం! వాకే అయిపోయింది కూడా. చాలా ఇదయ్యా ఆ తరవాత!"

"ఎందుకు మీ కలవరింపేగా! అందర్నీ ఏడిపించినట్టు, చేద్దామనుకున్నారు. నేనుగనుక కాస్త తొరపడితే లెంపలు వాయిద్దామనుకొన్నారు. కదూ?"

"అమ్మో! అసాధ్యులే! ఏమో అనుకున్నా. మనిషి తత్వం ఇట్టే కనిపెట్టేస్తారే!"

"లేకపోతే! నాకు మీసంగతేకాదు,

ఆడవాళ్ళందరి సంగతి కూడా బాగా తెలుసు అందుకే ఎక్కడ లెంపలు వాచిపోతాయో ని ఇలా అబద్ధాలాడుతూ చాలా జాగర్తగా వుంటా ప్రతివాళ్ళదగ్గిరా."

తన విచిత్రప్రవర్తనకి ఒక కారణం చెప్పాడు.

"ఇంకా"

"పెళ్లయిందని చెప్తే ఇహ ఏ ముసలాడూ కారుగుమ్మంలోకి తీసుకొచ్చి ఎక్కమనడు. గంటల తరబడి సంబంధాలసొదితో నా టైం వేస్టు చెయ్యడు"

"ఇంక కావున్నాయా?"

"ఏ ఆడదీ వెంటపడదు. కనీసం చూద్దామనైనా చూడదు."

"అబ్బో! ఆఁ.....ఇంకా" కొంటెగా అడిగింది అతని కళ్ళల్లోకి చూస్తూ.

"అలా చెప్పబట్టే ఈ ఇంటావిడ ఇంత చక్కని, విశాలమైన పోర్షన్ అద్దెకిచ్చింది"

"అయితే నాటకాలు మహాచక్కగా ఆడగలరు, మానాన్న చెప్పినట్టు."

నవ్వింది.

"అవసరాన్నిబట్టి"

ఇంకా అవసరం వుందా? లేక చాలిస్తార?'

"చాలించాల్సిన అవసరం ?"

"ఒయిటుపడి పోయారుగా"

"అయితే ఏం? మీ ఒక్కరికేగా తెలిసింది. మహా అయితే ఆఫీసులో చెప్తారు! అంతే! అంతేగా! ఈ వూరుకాకపోతే ఇంకోవూరు! ఈ ఆఫీసుకాకపోతే ఇంకో ఆఫీసు" చాలా నిబ్బరంగా వుంది సమాధానం.

"అయితే ఇంకా వేస్తారన్నమాట!"

"చెప్పాగా నా అవసరంబట్టి"

"పోనీ మీకు అభ్యంతరం.. .లేకపోతే", నవ్వేస్తూ అన్నది.

"లేకపోతే?"

"మా ఇంట్లో చక్కటి పోర్షన్ ఇప్పిస్తా. మా అయ్యతో చెప్పి'

'అక్కడికి' ఒక జెడవ ఏర్పడింది. "మిగతా ప్రమాదాలు?" రేఖ చేత చెప్పించాలని అతని సరదా.

"ఏముసలాడూ, ఓ అమ్మాయీ, మీ వెంట పడకుండా ఓ మార్గం చెప్పనా?"

"ఊఁ......."

రేఖ ముఖంలోకి చూశాడు చిలిపిగా నవ్వుతూ.

(మిగతా 63 వ పేజీలో